# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

శనివారం 20, సెప్టెంబర్ 2025





# 35 శాతం లాభాల వాటాను వెంటనే ప్రకటించాలి

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జీఎంల కార్యాలయాల ముందు ధర్నాలు

రెబ్బెన, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

సింగరేణిలో కార్మికుల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈరోజు సింగరేణి అన్ని ఏరియా ల జీఎం ఆఫీసుల ముందు ధర్నా పిలుపుమేరకు బెల్లంపల్లి ఏరియా గోలేటి జీఎం కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ మహా ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గోలేటి బ్రాంచ్ కార్యదర్శి తిరుపతి, ఉపాధ్యక్షుడు భయ్యా మొగిలి మాట్లాడుతూ మిగతా 2లో..









# వాస్తవ లాభాలు తక్షణమే ప్రకటించాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ✪ జీఎం కార్యాలయాన్ని ముట్టడించిన ఏఐటీయూసీ శ్రేణులు




నస్పూర్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

గత ఆర్థిక సంవత్సరం సింగరేణి సంస్థకు వచ్చిన వాస్తవ లాభాలు తక్షణమే ప్రకటించి, కార్మికులకు 35 శాతం వాటా చెల్లించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. సింగరేణి యాజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం ఏఐటీయూసీ శ్రేణులు శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని ముట్టడించి, ధర్నా చేపట్టారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ, సింగరేణి బోర్డు డైరెక్టర్ల సమావేశం జరిగి నెల రోజులు పూరాతయిందని, దసరా పండుగ సమీపిస్తున్న ఇప్పటి వరకు లాభాలు ప్రకటించకపోవడంలో ఆంతర్యం ఏముందని ప్రశ్నించారు. గతంలో జరిగిన మిగతా 2లో..

# ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు

### ● ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

ఆసిఫాబాద్ సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టిఎల్ఎం. మేళ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయి టిఎల్ఎం. మేళలో ఉపాధ్యాయులు, మిగతా 2లో..



### 2002, 2025 ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను

# పకడ్బందీగా నిర్వహించాలి

*** రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

నస్పూర్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



2002, 2025 ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002, 2025 ఓటరు జాబితాల సరిపోల్చే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఓటర్ల జాబితాల మధ్య విశ్లేషణ, మ్యాచింగ్, బ్యాచింగ్ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితా పరిశీలనను వ్యవస్థీకృతంగా నిర్వహించేందుకు 4 కేటగిరీలుగా విభజించి తదనగుణంగా నిర్దేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కేటగిరీ ఎలో 2002, 2025 రెండింటి జాబితాలోనూ ఒకే వ్యక్తి పేరు ఉన్నట్లయితే ఏ విధమైన డాక్యుమెంట్ అవసరం లేదని, ఈ చర్య స్పష్టంగా సరిపోలిన కేటగిరీగా పరిగణించ బడుతుందని తెలిపారు. కేటగిరీ బి2002 జాబితాలో పేరు లేదు, కానీ వ్యక్తి పుట్టిన సంవత్సరం 1987 కన్నా ముందు అయి ఉండాలని, అటువంటి వారు ఎన్నికల సంఘం సూచించిన 11 డాక్యుమెంట్లలో కనీసం ఒక్కటి.. సమర్పించాలని తెలిపారు .కేటగిరీ సి లో 2002 జాబితాలో పేరు లేదు, వ్యక్తి పుట్టిన సంవత్సరం 1987 నుండి 2002 మధ్య (తద్వారా 18 సంవత్సరాలు కన్నా తక్కువ వయస్సు) అటువంటి వారు ఒక స్వీయ డాక్యుమెంట్, కుటుంబ సంబంధిత డాక్యుమెంట్ మర్పించాలని తెలిపారు. కేటగిరీ డి 2002లో పేరు లేదు, 2004 తర్వాత జన్మించినవారు కానీ, 2025 జాబితాలో పేరు ఉందంటే ఒక స్వీయ డాక్యుమెంట్, తల్లిదండ్రుల డాక్యుమెంట్ తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు. ఈ నెల 24వ తేదీ గా నివేదికలు సమర్పించాలని తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా నివేదికలు రూపొందించాలని తెలిపారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం పిల్లలు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను ఎన్నికల విభాగం అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది

- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా టి.ఎల్.ఎం మేళాకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల భవితవ్యాన్ని బంగారుమయం చేసి, వారి జీవితాలను తీర్చిదిద్దే బాధ్యత గల వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు. పిల్లల తల్లిదండ్రులలో దినసరి కూలీలు, ఉద్యోగులు, అనేక రంగాలలో పనిచేస్తున్న వారు ఉంటారని, తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉన్నతమైన విద్యను అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తారని తెలిపారు. పిల్లల అవసరాలు తీర్చి ఏకాగ్రతతో చదువుకునేందుకు అవసరమైన వాతావరణాన్ని కల్పిస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఇంగ్లీష్, హిందీ, తెలుగు భాషలలో చదవడం, రాయడం, మాట్లాడడం తప్పనిసరిగా వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. సాధారణ విద్యార్థుల కంటే ఉపాధ్యాయుల పిల్లలలో అభ్యసన నైపుణ్యాలు మెరుగ్గా ఉంటాయని, ఇదే స్థాయిలో విద్యార్థులందరిలో పఠన సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. తల్లితండ్రులు తమ పిల్లలకు మెరుగైన విద్యను అందించేందుకు ఇతర ప్రాంతాలలో స్థిరపడి చదువు నేర్పించేందుకు కృషి చేస్తూ ఉంటారని తెలిపారు. మానవ జీవితంలో విద్యకు అంతటి ప్రాముఖ్యత ఉంటుందని, చిన్నపిల్లలు ఏ విషయాన్నైనా త్వరగా నేర్చుకుంటారని అన్నారు. కొంత మంది చదువు లేని తల్లిదండ్రులు వారి పిల్లలకు ఉన్నత విద్యను అందించేందుకు శ్రమిస్తుంటారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించి ప్రతి విద్యార్థి చదువుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్య, అభ్యాసన ప్రమాణాలను మెరుగు పరచడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సదుపాయాల నడుమ నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని, ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రహరీ గోడ, అదనపు గదులు ఇతర అనేక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి చదువు ఆవశ్యకతను తెలియజేయాలని, ప్రభుత్వ పాఠశాలలలో అవసరమైన సదుపాయాలపై ప్రతిపాదనలు సమర్పిస్తే సమకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో వంటశాల, భోజనశాల, ఇతర సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో నూతనంగా 270 మంది ఉపాధ్యాయులను నియమించి విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, పాఠశాలలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి ప్రతి రోజు క్రమం తప్పకుండా విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యేలా కృషి చేయాలని తెలిపారు. చదివితే కలిగే ప్రయోజనాలు ఆలస్యంగా తెలుస్తాయని, ఉపాధ్యాయులు లర్నింగ్, టీచింగ్ పద్ధతులను విద్యార్థులకు అర్థమయ్యేలా పాటించాలని తెలిపారు. పిల్లలు ఆటలు, పాటల ద్వారా అధికంగా నేర్చుకుంటారని, పిల్లలలో చదువుపై ఆసక్తి కలిగేలా కథలు, ఇతర అంశాల రూపంలో ఆకర్షించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా ఉపాధ్యాయులు దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం సైన్స్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆవిష్కరణలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 35 శాతం లాభాల వాటాను వెంటనే ప్రకటించాలి

(మొదటిపేజీ తరువాయి)

సింగరేణిలో లాభాలు ప్రకటించి త్వరగా 35 వాటాను కార్మికులకు త్వరగా చెల్లించాలని అలాగే స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో గతంలో అంగీకరించిన సొంతింటి పథకం, అలవెన్స్ పై ఐటి ని కంపెనీ చెల్లించే విధంగా, మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని, డిస్మిస్ అయిన కార్మికులకు మరొకసారి అవకాశం కల్పించాలని, సింగరేణిలోని మెడికల్ బోర్డును యధావిధిగా కొనసాగించాలని, సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడ్డ 42 వేల కోట్లను వెంటనే చెల్లించాలని, సింగరేణిలో రాజకీయ జోక్యం రోజుకు పెరిగిపోతుంది వెంటనే జోక్యాన్ని తగ్గించాలని వారు మాట్లాడుతూ ఈ డిమాండ్లపై వెంటనే సర్క్యులర్ జారీ చేయాలని వారన్నారు. ఈ ధర్నా అనంతరం జనరల్ మేనేజర్ విజయ భాస్కర్‌రెడ్డి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ధర్నాలో పాల్గొన్న గోలేటి బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు బి జగ్గయ్య, జూపాక రాజేష్, కిరణ్ బాబు,మీస చంద్రశేఖర్, సముద్రాల ఆనంద్, ఫిట్ కార్యదర్శిలు మారం శ్రీనివాస్, ఎంబడి రామయ్య, కోడం అశోక్, కందుల మల్లేష్, గడ్డం రమేష్ , మాల ఓదెలు, షిఫ్ట్ ఇంచార్జ్ పుట్ట అంజయ్య, తుంగల వెంకటేష్, కమిటీ సభ్యులు, నరేష్, సత్యనారాయణ, తిరుపతి, రాజకుమార్, మహిళా కార్మికులు, కార్మిక సోదరులు, కాంటాక్ట్ కార్మికులు, అందరూ పాల్గొని ఈ ధర్నాను విజయవంతం చేసినారు.

# సమతుల్యత ఆహారంపై అవగాహన కార్యక్రమం

బెల్లంపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త




బెల్లంపల్లి కృషీ విజ్ఞాన కేంద్రంలో హోమ్ సైన్స్ ఫుడ్స్ అండ్ న్యూట్రిషన్, సైంటిస్టుగా పని చేసే డాక్టర్ ప్రియ సుగంధి ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లిలోని బాలుర గురుకుల సీవోఈ పాఠశాల, కాలేజీలో స్వచ్ఛోచవ్ పెయింటింగ్, డ్రాయింగ్ కాంపిటిషన్ నిర్వహించారు, విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం సమతుల్య ఆహారం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయసాగర్, సూపరింటెండెంట్ రాజశేఖర్, పీఎంశ్రీ ఇన్‌చార్జ్ కమలాకర్, మల్లికార్జున్, శివతేజ, స్రవంతి, ప్రవీణ్, మహేశ్, శశికుమార్ పాల్గొన్నారు. విజేతలకు బహుమానాలు అందచేశారు.

# వాస్తవ లాభాలు తక్షణమే ప్రకటించాలి

(మొదటిపేజీ తరువాయి)




గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యం అంగీకరించిన అంశాలపై సర్క్యులర్లు నేటి వరకు జారీ చేయకపోవడాన్ని నిరసిస్తూ ఈనెల 12న జరగాల్సి న స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించినట్లు తెలిపారు. మెడికల్ బోర్డు వెంకటనే నిర్వహించాలని, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని, యాజమాన్యం అంగీకరించిన అంశాలపై సర్క్యులర్లు విడుదల చేయాలని, లేని యెడల ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని, అవసరమైతే సమ్మెకు సిద్ధమని యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా, బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టె కిషన్ రావు, బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, నాయకులు వంగ రాజేశ్వరరావు, అఫ్రోజ్ ఖాన్, సంపత్, ప్రసాద్ రెడ్డి, బద్రి బుచ్చయ్య, అడ్డు శ్రీనివాస్, సురేష్, దాడి రాజయ్య, మురళి చౌదరి, గునిగంటి నరసింగరావు, ఆకుల లక్ష్మణ్, మారుపెల్లి సారయ్య, మోతే లచ్చన్న, ఆడెపు మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు

(మొదటిపేజీ తరువాయి)

విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం సంతోషంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సృజనాత్మక శక్తిని పెంపొందించవచ్చని తెలిపారు. విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచవచ్చని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలిపారు. అనంతరం విజేతలైన వారిని అభినందించారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించే మేళలో పాల్గొని విజయం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు ఉదయ్ బాబు, సుభాష్, సమన్వయకర్త శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మిద్దాం

## - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**నస్పూర్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**

సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మిద్దామని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు లతో కలిసి పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 16వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించనున్న పోషణ మాసం కార్యక్రమాన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో ప్రతిరోజు నిర్వహిస్తున్న కార్యక్రమాలను పర్యవేక్షించాలని, విద్యాశాఖ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టిక ఆహారం పై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భిణులు తమ వివరాలు నమోదు చేసుకుని, సమయానుసారంగా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించుకునేలా అవగాహన కల్పించడంతో పాటు వారి ఇండ్లలోని మగవారికి పాటించవలసిన జాగ్రత్తలను వివరించాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గర్భిణులకు అవసరమైన వైద్య పరీక్షలను సకాలంలో అందించాలని తెలిపారు. సూపర్ వైజర్లు తమ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షించాలని, విధుల పట్ల నిరక్ష్యం వహించే అంగన్వాడీ టీచర్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వామ్యం చేయాలని, మూత్రశాలలు లేని అంగన్వాడి కేంద్రాలను గుర్తించి ఉపాధి హామీ పథకం క్రింద ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పోషణ మాసం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించి పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉప వైద్యాధికారి సుధాకర్, సి.డి.పి.ఓ విజయ, రజిత, పోషణ్ అభియాన్ జిల్లా సమన్వయకర్త సౌజన్య, జిల్లా ప్రాజెక్టు సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ముందస్తు బతుకమ్మ సంబరాలు

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**

ఆసిఫాబాద్ గిరిజన క్రీడా పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం సాయంత్రం గిరిజన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుర్సంగే జంగు, పిడి బండ మీనా రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ సంబరాలలకు ముఖ్య అతిథిగా గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ రమాదేవి, జిసిడిఒ శకుంతల హాజరై క్రీడా పాఠశాల ఉపాధ్యాయురాళ్లు, పాఠశాల విద్యార్థులతో కలిసి బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు . ఈ సందర్భంగా డిడి మాట్లాడుతూ తెలుగు సంప్రదాయాల పూల పండుగగా జరుపుకుంటున్న బతుకమ్మ వేడుకల్లో విద్యార్థినిలు పాల్గొని సంబరాలు జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏటిడిఓలు చిరంజీవి, శ్రీనివాస్, హెచ్‌డబ్ల్యూ సాయిబాబా, కోచ్‌లు విద్యాసాగర్, అరవింద్, తిరుమల్, క్రీడా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజె ధర్నాను విజయవంతం చేయాలి

### - మీడియాపై విధించిన ఆంక్షలు ఎత్తివేయాలి

### - జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సంపత్ కుమార్

**రెబ్బెన, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మీడియా పై విధించిన ఆంక్షలు వెంటనే ఎత్తివేయాలని టియుడబ్లూజే ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సంపత్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం రెబ్బెనలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 22న ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట టీయూడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో జిల్లాలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. జర్నలిస్టుల ధర్నా కార్యక్రమానికి రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు మద్దతు తెలుపాలని కోరారు.



## సహకార సంఘంలో సర్వసభ్య సమావేశం

**బజార్హత్నూర్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం రోజు చైర్మన్ మేకల వెంకన్న అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. అందులో రైతులకు కావలిసిన ఎరువుల అమ్మకాలు మరియు కొనుగోలుకు సంబంధించిన అంశాలను చర్చించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ వామన్ రెడ్డి, సిఈఓ బి. నారాయణ, డైరక్టర్లు చట్ల వినీల్, నారడి లింగన్న, సత్యనారాయణ, షేర్ సింగ్, సకారం, రాజేంద్ర ప్రసాద్, దేవరావు, సంతోష్, శంకర్, చంద్రబాయి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్ గొండ్ జిల్లా ఉపాధ్యాక్షుడిగా భోజన్న

**బోథ్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**



బోథ్ మండలం మర్లపల్లి గ్రామానికి చెందిన రామెల్లి భోజన్నను శుక్రవారం రాజ్‌గోండ్ సేవ సమితి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగిందని. జిల్లా అధ్యక్షుడు పంద్రం శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా భోజన్న మాట్లాడుతూ ఉపాధ్యక్షుడిగా నియమించి తనపై నమ్మకం ఉంచినందుకు ఆదివాసి సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సోయం బాపురావు ఉపాధ్యక్షుడు భోజన్నను శాలువాతో సన్మానించి అభినందనలు తెలపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి విషం రావు, విశ్వేశ్వర్, అమృత రావు, తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

## ఉపాధ్యాయుల కృషి అభినందనీయం

**కెరమెరి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**

మండలంలోని చిన్న సాకడ ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తిస్తూ విద్య అభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయుడు చాహకటి శ్యాంరావు ఎస్‌సిఈఆర్‌పి, ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న సిఆర్‌టి ఉపాధ్యాయురాలు కే.సుజాత కృషి అభినందనియమని గ్రామస్తులు అన్నారు. ఇటీవల జిల్లా స్థాయి ఉత్తమ టీచర్ అవార్డు పొందిన ఎస్‌సిఆర్‌పి శ్యాంరావు మండల స్థాయి ఉత్తమ టీచర్ అవార్డు పొందిన సుజాత గ్రామస్తులు శాలువాతో సత్కారించి అభినందించారు. గత పది సంవత్సరాలుగా పాఠశాలలో విధులు నిర్వర్తిస్తూ విద్య, మౌలిక వసతులతో పాటు గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ విశేషంగా కృషి చేసిన శ్రీ. చాహకటి శ్యాంరావు సేవలు మరువలేనివని గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెందోర్ మోతిరాం మాజీ ఎంపీపీ, గ్రామ పటేల్ పెందోర్ దంభిరావు, పెందోర్ ఆనందరావు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, సెడ్మకి తుకారాం బీజేపీ మండల అధ్యక్షుడు, పెందోర్ శ్రీనివాస్ పిఎస్ఆర్ పటేల్ సేవా సమితి ఫౌండర్, సర్మేడీ రాయ్ సిడం జంగు, మడవి సోము, భుజంగరావు, రాంశావ్, గుణవంతరావు, నాగోరావ్, ఇస్రు తదితరులు ఉన్నారు.

## చిన్నారుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**అసిఫాబాద్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**

చిన్నారుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని డీసీపీఓ బూర్ల మహేష్ పేర్కొన్నారు. శుక్రవారంఆసిఫాబాద్ మండలంలోని తుంపల్లి గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ దేవిక అధ్యక్షతన గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీఓ మాట్లాడుతూ గ్రామంలోని బాల సంరక్షణ కమిటీ బాలల సంరక్షణకు, వారి భద్రతకు తీసుకోవాల్సిన చర్యలు కమిటీ యొక్క బాధ్యతలను వివరించారు. గ్రామంలో 14 ఏళ్ళు లోపు బాలిబాలికలందరూ విధిగా పాఠశాలలో చేర్పించాలని, పిల్లలను పనిలో పెట్టుకుంటే బాల కార్మిక నిషేధ చట్టం ప్రకారం యజమానుల పైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని, బాల్య వివాహాలు చేస్తే బాల్య వివాహ నిషేధ చట్టం ప్రకారం సంబంధిత వ్యక్తుల మీద కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసినా, పిల్లలను పనిలో పెట్టుకున్నట్లు గుర్తిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098/112 కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరహరి, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ బాల ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్ చంద్రశేఖర్, సోషల్ వర్కర్ ప్రవీణ్ కుమార్, పెద్దలు కిశోర బాలురు, బాలికలు పాల్గొన్నారు.





## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**కాగజ్‌నగర్ టౌన్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల కాగజ్‌నగర్‌లో హెయిర్ ఎన్ఎస్ఎస్ యూనిట్, విమెన్ ఎంపవర్ మెంట్ సెల్ ఆధ్వర్యంలో ముందస్తుగానే బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి అధ్యాపకులు, విద్యార్థినిలు బతుకమ్మ ఆటలు ఆడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె. శ్రీదేవి బతుకమ్మ పండుగ యొక్క ప్రాశస్తం గురించి వివరించారు. రాబోయే తరాల వారికి స్ఫూర్తి దాయకంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ తూడూరు దత్తాత్రేయ, విమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ లెక్చరర్. బీ. రోజ్ మేరీ తదితరులు పాల్గొన్నారు.






### 23న హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో

# బతుకమ్మ సంబరాలు

**స్ట్రక్చర్ మీటింగ్‌ను బహిష్కరించడం సరికాదు - హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్**

**నస్పూర్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**

ఈనెల 23న శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో అచలభారత మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో విలేకరులతో మాట్లాడుతూ, బతుకమ్మ వేడుకలకు అచల భారత మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హాజరవుతారని, రాజకీయాలకతీతంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయాలని కోరారు. కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి శ్రీరాంపూర్ నుంచి ఉద్యమానికి మొదటి అడుగు వేస్తామని, సింగరేణి పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని, సీఎండీ స్ట్రక్చర్ మీటింగ్ లో కార్మికుల సమస్యలపై మాట్లాడాల్సిన ఏఐటీయూసీ సమావేశాన్ని బహిష్కరించడం సరికాదని, వీఆర్ఎస్ స్కీం ఏఐటీయూసీ హయాంలోనే రద్దయిందని, గత ఆరు నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించకపోవడంతో కార్మికులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని పేర్కొన్నారు. వేలంలో పాల్గొంటే బొగ్గు బ్లాగులు సింగరేణికే వస్తాయని గ్యారెంటీ ఏముందని గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులను ప్రశ్నించారు. తెలంగాణలోని బొగ్గు గనులు వేలం లేకుండా నామినేషన్ పద్ధతిలో సింగరేణికే కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి, బ్రాంచ్ సెక్రటరీ పొనగంటి అశోక్, నాయకులు సత్యనారాయణ, అడ్లూరి అనిల్, దుర్గం లక్షుఋఋ మ్రణ్, వెంకటస్వామి, శ్రీనివాస్, సురేందర్, వినయ్, అశోక్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# రైల్వే కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ఎనిమిదవ వేతన సంఘం అమలు చేయాలి

**- బెల్లంపల్లిలో మజ్దూర్ యూనియన్ ధర్నా**

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**

ఆల్ ఇండియా రైల్వేమెన్ ఫెడరేషన్ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకత్వ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా నిర్వహించే ధర్నాలో భాగంగా శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే సీ అండ్ డబ్ల్యూ డీ పో షెడ్ ఎదుట లోకో పైలట్ క్రూ లాబీ ఎదుట స్వచ్ఛందంగా కార్మికులతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ చైర్మెన్ ఎస్ నాగరాజు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే కార్మికుల ఎడల నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే రైల్వే కార్మికుల ఎనిమిదవ వేతన సంఘం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైల్వే లోకో పైలట్లకు కేంద్ర ప్రభుత్వం కిలో మీటర్ కు 25 శాతం అలవెన్స్ చెల్లించాలని వీటి నుంచి 70 శాతం ఇన్కమ్ టాక్స్ మినహాయించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విలువలతో కూడిన వేతన సంఘాన్ని వెంటనే ప్రకటించి జనవరి 2026 నుండి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ జి.సాంబశివుడు, ట్రెజరర్ షోకిన్ మీనా, నాయకులు నిరాజ్ అగర్వాల్, కె.శంకరయ్య, యూనియన్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికే కాకుండా శరీర దృఢత్వానికి తోడ్పడుతాయి

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**

సింగరేణి 61వ వార్షిక క్రీడలు వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 61వ వార్షిక క్రీడాల్లో భాగంగా మందమర్రి పట్టణంలో గల సిఈఆర్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాక్టింగ్ జనరల్ మేనేజర్ విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్, సేలంద్ర సత్యనారాయణ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు కళాకారులు కోల్ ఇండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని, సీనియర్ క్రీడాకారులు సంస్థలు పనిచేస్తున్న యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని అన్నారు. ఈ క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శరీర దృఢత్వానికి తోడ్పడతాయని వారన్నారు. ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.కార్తీక్ (సీనియర్ పి.ఓ, జియం ఆఫీస్) క్రీడల కార్యదర్శి, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపెర్వైసర్ అశోక్, డబ్ల్యూ పిఎస్ అండ్ జిఎ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివకృష్ణ, శాఖ శ్రీను జనరల్ కెప్టెన్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.




# సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

**- ఎస్‌సిసిడబ్ల్యుయు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డి. బ్రహ్మానందం**

**నస్పూర్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**

శ్రీరాంపూర్ ఏరియాలో విధులు నిర్వహిస్తున్న సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డి. బ్రహ్మానందం అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కా రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ, ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వహించే చోట మౌలిక సౌకర్యాలు కల్పించాలని, జివిఆర్ క్యాంప్, జిపి రోడ్, లారీ కంట్రోల్, బోర్వెల్, సిఎస్‌పి స్టోర్, సిడివై, స్క్రాప్ యార్డ్, ఎస్సార్పీ 3,3ఏ పోస్టుల వద్ద వర్షం వస్తే డ్యూటీ చేసే పరిస్థితి లేదని, చుట్టూ నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటుందని, కొన్నిచోట్ల పైకప్పులు లేవని, కొన్ని ప్రాంతాల్లో గస్తీ చేయాల్సిన పరిధి ఎక్కువగా ఉండటం వల్ల దొంగలు సెక్యూరిటీ గార్డ్స్ కళ్లు కప్పి చోరీ చేస్తున్నారని, ఇలాంటి పోస్టులో ఇద్దరు గార్డులను కేటాయిస్తే దొంగల నుంచి సింగరేణి ఆస్తులను కాపాడుకునే వీలుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు శంకరి సత్యం, కొదురుపాక సదానందం తదితరులు పాల్గొన్నారు.

